ఆంధ్ర సేఫ్
నేడే సంప్రదించండి

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 23-11-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

మహాభృంగరాజ తైలము
వెంట్రుకలసురాలనీయదు
తలబాధలనువారించును

చైనా చేతి కాల్పుల విరమణ: వర్తమానం అందినట్లు ప్రధాని ప్రకటన

శత్రు సేనబొండిలా పర్వతపాదాలవరకు రాలేదని పార్లమెంటులో వెల్లడి

పెకింగ్ యుద్ధవిరమణ ప్రతిపాదనలపై చర్చ జరగాలని సభ్యుల కోరిక: స్థూల పరిశీలన మాత్రమే జరపవచ్చునని నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, నవంబర్ 22:

ఇంతవరకు ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిబట్టి, గత అర్ధరాత్రినుంచి చైనా సేనలు కాల్పులు విరమించినట్లు ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు.

ఇదేవిధమైన ప్రకటన రాజ్యసభలో చేస్తూ, నెహ్రూ ఈ విషయాన్ని మరికొంత స్పష్టంగా చెప్పారు. "మాకు అందిన వర్తమానాన్నిబట్టి నిన్న సాయంత్రం నుండి కాల్పులు ఆగిపోయినాయి. అంటే, చైనాకు సంబంధించినంతవరకు యుద్ధవిరమణ జరిగిందని అర్థం. ఇంతకన్నా ఇతరమైన వర్తమానమేమీ ఇంకా అందలేదు," అన్నారు.

చైనా పత్రిక ప్రకటన

ఈ విషయాన్ని చైనాలో పీపుల్సు డెయిలీ తన సంపాదకీయంలో కూడా వెల్లడి చేసింది "1962 నవంబరు 22 నుండి సరిహద్దు రక్షకులు తమచైనా ప్రభుత్వం ఆదేశాన్ని అనుసరించి, యుద్ధాన్ని విరమించారు" అని ఇది వ్రాసింది.

నెహ్రూ ప్రకటన

లోక్‌సభలో చేసిన ప్రకటనలో శ్రీ నెహ్రూ చైనా సైన్యాలు ఇంకా బోండిలా పర్వతాల దగ్గరకు రాలేదని, ఆ పర్వతాలకు ఉత్తరంగా ఎక్కడో వున్నాయని గూడా చెప్పారు.

నేడు లోక్‌సభ ప్రారంభం కాగానే అనేకమంది సభ్యులు ప్రధానిని యుద్ధవిరమణ ప్రతిపాదనను గురించి చైనా ఏమి చేసింది అని చెప్పవలసిందని కోరగా, అప్పుడు శ్రీ నెహ్రూ చైనా సైన్యాలు కాల్పులు మానినట్లు తెలియజేశారు.

ఒక సభ్యుడు, సరిగా అర్ధరాత్రి కాగానే మానివేశారా?

శ్రీ నెహ్రూ:— అర్ధరాత్రో, లేక అంతకు కొంచెం ముందుగానో.

చైనా సైన్యాలు బోండిలా పర్వతాను బాటివచ్చాయాయని అడగ్గా, వారు ఆ పర్వతాలకు దగ్గరకు వచ్చారని తానుభావించడంలేదని, వాటికి ఉత్తరంగా ఆ సైన్యాలు ఎక్కడో వుండివుంటాయని ఆయన సమాధానం చెప్పారు.

సభ్యుల కోరిక

చైనాకు సమాధానం పంపేముందు, వారి ప్రతిపాదనలపై పార్లమెంటులో చర్చ జరగాలని కొంతమంది సభ్యులు సూచించారు.

ప్రధాని నెహ్రూ ఆ సూచనకు ఇట్లా సమాధానం చెప్పారు: ఇటువంటి విషయాలలో సిద్ధాంతాలను, సూత్రాలను గురించి సభవారు చర్చించాలన్న విషయం నిన్ననే చెప్పాను. కాని, ఆ సిద్ధాంతాలను, సూత్రాలను ప్రాతిపదికగా చేసుకొని, ఒక ప్రత్యేక పరిస్థితి గురించి బయటపడటంఎట్లా? ప్రభుత్వం చూసుకోవలసి వుంటుంది."

పీపుల్సు డెయిలీ సంపాదకీయం

పీపుల్సు డెయిలీ తన సంపాదకీయంలో యుద్ధవిరమణను గూర్చి సవృత్తాంతాన్నే గాక, చైనా సైన్యాలు ఉపసంహారం విషయాన్ని గూడా కొంత వ్రాసింది. "ఇంకా తొమ్మిది రోజుల్లో, అనగా 1962 డిశంబరు 1 నుంచి ఈ పరిహార్దు రక్షకులు, చైనా ప్రభుత్వం ఆదేశాన్ని బట్టి, 1959 నవంబరు 7 న తమ ఆధీనంలోవున్న పరిహార్దు ప్రాంతాలకు బయలుదేరుతారు. "యథార్థ ఆధీన రేఖ"కు చైనా పదిహేడుల లోపల సైనిక నౌకేలు ఏర్పాటు చేయబడతాయి. ఈ యుద్ధవిరమణ, పేలుడు ఉపసంహారం, ఉన్నత స్థాయిమంతివాలు పీటిపల్ల అ అనంతరం జరిగే సమావేశాలలో ఇటు చైనా హక్కులనుగాని, భారతదేశం తన హక్కులనుగాని వదులుకోవలసిన అవసరం వుండదు. ఎవరి హక్కులకు ఈ ఏర్పాట్లవల్ల ఎటువంటి భంగము వాటిల్లదు."

చైనా త్రైసూత్ర పథకం:

దురాక్రమణకు ఆమోదముద్ర వేయడమే: నెహ్రూ నిరాకరణ

'చా'రు సమాధానం: సెప్టెంబరు 8 స్థావరాలకు వెళ్ళినా సర్దుబాటుకు అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 22: యుద్ధ విరమణ, పరిహార్దు ప్రదేశాలకు చైనా అక్టోబరు 24 న చేసిన త్రైసూత్ర పథకం తిరస్కరణను, ప్రధాని శ్రీ నెహ్రూ నవంబరు 14 న పంపిన లేఖ వ్రాశారు. ఇది శ్రీ చౌఎన్-లై నవంబరు 7 న వ్రాసిన లేఖకు సమాధానం.

ఆ త్రైసూత్ర పథకం చైనా ఇదివరలోను, ఇప్పుడు, దురాక్రమణగానిలిచి భారత భూభాగాలను తివ్రకింద అట్టిపెట్టుకోవడానికి తొందరపడగలదని, శ్రీ నెహ్రూ తిమ సమాధానంలో స్పష్టంచేశారు.

ఉభయుల లేఖలను శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో వుంచారు. తిమ సమాధానంలో శ్రీ నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు:

"చైనా సూచించిన ఈ పథకానికి భారత్ ఎన్నడూ వప్పుకోదు. ఏ పరిణామాలు సంభవించినా, ఎన్ని చిక్కులు వచ్చినా, సరే. ఇప్పటికే దురాక్రమణ ద్వారా స్వాధీనపడిన ప్రాంతాలను శాశ్వతంగా వుంచుకోవడమేగాక, సంప్రతింపుల ముసుగుతో మరికొన్ని లాగడానికి మీ ప్రతిపాదనలు తోడ్పడుతాయి."

"సెప్టెంబరు 8 న మీ సైన్యాలు తూర్పురంగంలో పరిహార్దు దాటి నూతోలా పరిహార్దు చౌకీ ప్రదేశం తెచ్చి పెట్టాయి. తిరిగి సెప్టెంబరు 8 స్థావరాలకు మీ సైన్యాలు పోలేదు. పరిణామ, నా అభ్యర్థనలు త్రోసిపుచ్చి పెద్ద పెట్టున దాడులు జరిపి వేలాది భారత భూభాగాలను ఆక్రమించి కూర్చున్నాయి. నేపా అంతిటా బలగాలనాక్రమించాయి. ఈ గాడి భాగా ఆలోచించి, పన్నిధమైన చేసిపట్టిన శాంతి చేసే పరిహర్దులో చేసిన మొదటదాడి ఇంగు శాత్యం. అట్టిదాడులేకుండా రంగంలో పెద్దుగా చోట్ల జరిగాయి, అది సమయంలో పశ్చిమరంగానికూడా ప్రారంభించాడు."

నంబూద్రిపాద్ అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 22: భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌ను నేడు తెల్లవారకట్ల అరెస్టు చేశారు. ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో వుండగా ఆయనను భారతరక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేయడం జరిగింది.

కాశ్మీర్ విషయంలో తొందరపడి ఏ చర్యకు దిగినా ప్రమాదం

అమెరికా కల్పించుకొని ఈ సమస్యను పరిష్కరించాలని ఆయూబ్ విజ్ఞప్తి

రావల్పిండి, నవంబరు 22: కాశ్మీర్ సమస్య విషయంలో పాకిస్తాన్ తొందరపడి ఏ పనీ చేయబోదనీ, యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ పాకిస్తాన్ కోరుతున్నదనీ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ విశదంచేశారు.

సీటో, సెంటోలాంటి సైనిక కూటాలను ప్రస్తావించి యీ ఒప్పందాల సభ్యత్వం విషయమై జాగ్రత్తగా పరిశీలించవలసినదిగా సభ్యులను కోరుతూ, పాకిస్తాన్ శ్రేయస్సుకు యీ ఒప్పందాలు హానికరమని నిర్ణయించేపక్షంలో వాటినుంచి తప్పుకోటానికి ప్రభుత్వం సంకోచించదని అధ్యక్షుడు తెలియజేశారు.

పాకిస్తాన్ పార్లమెంటు రహస్య సమావేశంలో అధ్యక్షుడు ఆయూబ్ రెండు గంటలపాటు ప్రసంగించారు.

భారతదేశం, కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకు నేటట్టు అమెరికా కృషి చేయాలనీ యీ వ్యవహారంలో అమెరికా జోక్యానికి యిది మంచి తరుణమనీ ఆయన సూచించారు.

శాంతియుత పరిష్కారం కుదరకపోతే పాకిస్తాన్ భారత దేశాలమధ్య జాయంతిగా పోరాటం కొలలేకపోటం భాయమను అయన తెలియజేశారు. ఆ పోరాటం ఆక్రమణతో ఆగదన్నారు.

చైనా దండయాత్ర భయం ఎక్కువ కాకపోతేనే, పరిమితి ప్రాంతాలా పరిమితంగా మాత్రమే జరుగుతున్నదనీ తమ అంచనా స్థిరంచేసిన ఆయన ప్రయాణం పరియాయపడిపట్టు చైనా కర్యుద్ధ్ధ ప్రకటన ముందుగు చేసిందని పాకిస్తాన్ అధ్యక్షుడు చెప్పారు. ఎక్కువ సైనిక సహాయాన్ని సంపాదించటానికి భారతదేశం దానిని గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నదన్నారు.

అమెరికా, బ్రిటన్, బెల్జియంలు భారతదేశానికి పరిష్కరాలు చేసిన ఆయుధాల జాబితాను సభముందుంచారు.

మిత్రులను సంపాదించటం పాకిస్తాన్ విధానమంటూ చైనా, సోవియట్ యూనియన్‌లతో మైత్రి పెంపొందించుకోటానికి పాకిస్తాన్ సర్వవిధాలా కృషి చేస్తుందనీ, అయితే సెంటో, సీటోలాంటి పాశ్చాత్యుల మద్దతుతో కూడిన సైనిక కూటాలనుంచి తప్పుకోటానికి యీ తరుణంకోదని విదితం చేశారు.

క్రిందటరాత్రి నలుపడిన పెకింగ్ నిర్యుద్ధ ప్రకటన నిమ్మట ఎలాంటి పరిణామాలు జరుగనున్నది, ఆయన బయటపెట్టలేదు. అయితే ఆయన ప్రసంగపు ధోరణినిబట్టి, భారత పాకిస్తాన్ ఆసియాలమధ్య ఘర్షణ కొనసాగుతూనే ఉంటుందని స్ఫురించింది.

ఈ సమావేశానికి హాజరైన పాకిస్తాన్ సర్వసైన్యాధిపతి జనరల్ మూసా, తదితర ఉన్నత సైనికాధికారులు, నేడు పటుల సహాయంతో, చైనా-భారత సైన్యాల ఉనికిని సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటిష్ ప్రధానమంత్రి మాక్మిలన్, ప్రధాని నెహ్రూలకు అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌కు సమర్పించిన ఉత్తర ప్రత్యుత్తరాలను పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మదాలీ సభ్యులకు చదివి వినిపించారు.

చైనా-భారత పోరాటం సంప్రతింపులద్వారా శాంతియుతంగా పరిష్కారం కావటం తన ఆకాంక్షగా ఆయన ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితులలో పాకిస్తాన్ భద్రతకు ప్రమాదంలేదనీ, పాకిస్తాన్ పరిహార్దుల వెంబడి భారత సైన్యం బలాలు, అవతల పాకిస్తాన్‌కు వ్యతిరేక మార్గాలలో రహస్య మద్దతుతో అక్కడ బలాలు విడిచి ఉన్నాయని అన్నారు.

ఆయన చూపించిన సైనిక సడలింపుకు (సీటో) మద్దతుగా పాకిస్తాన్‌కు సాయం కొంత ప్రయోజనం ఉంటుందని అన్నారు. అంతే గాక పాకిస్తాన్ తన ఆయుధాలు సైన్యంలో కూటమిమాత్రం, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో

తేజ్‌పూర్‌లో మామూలు పరిస్థితి

స్వస్థానాలకు క్రమంగా ప్రజల ఆగమనం

తేజ్‌పూర్, నవంబరు 22: లోయిలా పర్యటకులకు 50 మైళ్ళదూరంలో వున్న తేజ్‌పూర్ పట్టణం నేడు శాంతంగా, మామూలుగా వుంది.

పట్టణంలో తిరిగి పౌరపరిపాలనం నెలకొంటుంది. ఇదివరకు ఇతరప్రదేశాలకు తరలించబడిన ప్రజలు తిరిగి స్వస్థానాలకు చేరుకుంటున్నారు.

ప్రమాదకరమని తాను భావిస్తున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు తెలియజేశారు తనను ఎంతో వత్తిడి చేసినప్పటికీ, పాకిస్తాన్ భద్రతకు కమ్యూనిజం కంటె "హిందూ సామ్రాజ్యవాదం"మే ఎక్కువ పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేశాలని పన్నిహించి చేస్తున్నదన్నారు.

కాశ్మీర్ సమస్య ఆపరిష్కృతంగా ఉన్నంతవరకు భారత పాకిస్తాన్‌ల మధ్య సత్యత పాటదనీ, యీ వ్యవహారంలో తాను సమ పడ్డప్పటికీ పరిష్కారానికి పాకిస్తాన్ ఎప్పుడూ సిద్ధమేనని కూడా అధ్యక్షుడు తెలిపారు.

భారతదేశం ఉచితాసుచితాలను పరిశీలించటానికి యిది అదనపు శీతయూబ్ చెప్పినట్లు తెలుస్తున్నది.

"అంతర్జాతీయ కమ్యూనిజం"కంటె "హిందూ సామ్రాజ్యవాదం"మే ఎక్కువ

డిశంబరు 11 దాకా పార్లమెంటు పొడిగింపు

లోక్‌సభలో సత్యనారాయణసిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 22:

ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశం మొదట్లో అనుకున్న విధంగా డిశంబరు 11 దాకా జరుగుతుంది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు లోక్‌సభలో ఈ ప్రకటన చేశారు.

ఆఫ్రియన్‌లను మభ్యపెట్టే దగాకోరు ప్రచారం

చైనా పతిపాదనలపై అమెరికన్ ప్రవీణుల వ్యాఖ్యానం

న్యూయార్క్, నవంబరు 21: పోరువిరమణ గురించి చైనాచేసిన ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించిన దౌత్య, సైనిక ప్రవీణులు, అది ఆఫ్రో ఆసియా దేశాల ప్రజలను మభ్యపెట్టటానికి ఉద్దేశించిన 'ప్రచార బూటకం'మేనని అన్నారు.

అస్సాం మైదానాలలోకి, బహుశా న్యూఢిల్లీలోనూ, సరిహద్దు నూగా లను కిమితి పద్దులోనే వ్యవధానం పొందేసుకుకూడా చైనా ఈప్రకటన చేసి వుండవచ్చునని వీరు అన్నారు.

ఈ ప్రతిపాదనలు అక్టోబరు 24 న చేసిన వాటికంటేకూడా కొన్ని విషయాలలో భారతదేశానికి అన్యాయంగా వున్నవని వారు పేర్కొన్నారు. ఇటువంటివాటిని నొక్కిచెప్పటం ద్వారా చైనా, భారత మైదానాలలో తిరిగివచ్చే ప్రాంతాన్నికూడా దాటి ముందుకుపోయేందుకు ఒక సాకును ఏర్పరుచు కొంటోందన్నారు. భారతదేశం వీటిని తిరస్కరించితే తాను శాంతియుత పరిష్కారంకోరినా భారతదేశం మొండి పట్టుదలవల్ల తాను ఎదురుదెబ్బ కొట్టకతప్పని పరిస్థితి ఏర్పడిందని చైనా అనవచ్చు.

ఈ సందర్భంలో వారు పోరు విరమణ తర్వాత జరిగిన సైన్యం ఉపసంహరణకు డిసెంబరు 1-తరువాత చైనా వివరిస్తే ఏర్పడుతుందేమో అని అన్నారు.

చైనా ప్రతిపాదనల గురించి లోతుగా పరిశీలించినట్లయితే, ముఖ్యంగా లోయ కొన్ని ప్రదేశాలు ఒకటి సంవత్సరం చివరి. ఇది ఇంచుమించు ప్రధాని నెహ్రూ కోరిన వాటికి దగ్గరగానే వున్నట్లు సూచించాయి. ఇది ఇక్కడి నిరుత్సాహం కలిగించింది.

అయితే దరిమిలాయి పూర్తి వివరాలు అందినమీదట, జాగ్రత్తగా పరిశీలించి, కీలక ముఖ్యంగా చివరలో చైనా ఏ పరిస్థితులలో తాను ఎదురుదెబ్బలు తగిలి వస్తుందో చేసిన వివరణ, వీటి విస్తృతాన్ని పెల్లడించిందన్నారు.

అధ్యక్షుడు కెనెడీ ఈ ప్రతిపాదనలు, ఆయనకు ఇక రెండు గంటలకుపూర్వకా గోష్ఠి జరుపుతారనగా అందాయి. శ్రీ నెహ్రూ కోరికను పురస్కరించుకొని, భారత దేశానికి భారీ యుద్ధ సైనిక సహాయం చేయబోతున్నట్లు ఆయన ఆ గోష్ఠిలో ప్రకటించదమాను కొన్నారు. కాని ఈ ప్రతిపాదనల తొలి వార్తలు ఆయనకుకూడా నిరుత్సాహం కలిగించాయి. అందుచేతనే ఆయన 'ఏకో పోరువిరమణ ప్రతిపాదన' అని అక్కడ పేర్కొన్నారు.





గంటల పంచాంగము

శ్రీ శుభకృతు నం॥ కార్తీక బ॥ ద్వాదశి 1962 నం॥ నవంబరు 23 శుక్రవారం ఉ॥ ద్వాదశి పూర్తి; పూర్వ ప॥1-12; వర్జ్యం రా॥ 10-9 ల 11-56 తు॥ బ॥ ద్వాదశి నవంబరు 24 శనివారం ఉ॥ ద్వాదశి ఉ॥ 6-34; చిత్రా పా॥ 4-3; వర్జ్యం రా॥ 10-14 ల 12-0 తు॥

ఆంధ్రపత్రిక

ఒకులేయని యువరింపిన
పరవర తుష్ప్రయము తన నువంబున కను దా
పొరుంకు పని పేయువికి
పరాయణము పరమధర్మపథముం జెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృతు నం॥ కార్తీక బ॥ ద్వాదశి
శుక్రవారం

కమ్యూనిస్టులఅరెస్టు

రక్షణ నిబంధనలక్రింద అన్ని రాష్ట్రాలలోను కమ్యూనిస్టు ప్రముఖులను అరెస్టు చేయడం ప్రారంభించారు; రెండు వారాల క్రితం శ్రీ రణదివే ప్రభృతులను అరెస్టుచేసినప్పుడే మిగిలిన మద్దతుదార్లనుకూడా ఎందువల్ల అరెస్టు చేయలేదన్న అనుమానం చాలామందికి కలిగింది. డాంగే వర్గానిది పై చేయి అయినందున భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం కమ్యూనిస్టు చైనాను ఖండిస్తూ చేసిన తీర్మానంవల్ల ఏదో మేలు కల్గుతుందనే భావం తో ప్రధాని నెహ్రూ, దేశీయవ్యవహారాలమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగతవారంపార్లమెంటులో చేసిన ప్రకటనలు కూడ పెక్కుమందికి ఆశ్చర్యం కలిగించినవి. కమ్యూనిస్టులను ఇంకా ఎందువల్ల విశ్వసిస్తున్నారనే ప్రశ్నలు కూడ వినవచ్చాయి. ప్రజలకు సంబంధించినంత వరకు కమ్యూనిస్టులమీద నమ్మకం పనాడోపోయింది. ఇక మాతృదేశానికి ప్రమాదం సంభవించిన తీక్ష్ణస్థితిలో కమ్యూనిస్టు నాయకులుచేసిన ప్రసంగాలు కూడా ప్రజలకుమరింత అసహ్యం ఆగ్రహం కలిగించాయి. ఒక సభలో ఒకగంటసేపు కొందరు కమ్యూనిస్టు నాయకులు చేసిన ప్రసంగాలను పరిశీలించిచూస్తే దీనికి కారణ మేమిటో కనిపిస్తుంది. స్నేహసుహృద్భావాలను వాంఛిస్తున్న మాతృదేశంమీద అన్యాయంగా దురాక్రమణకుదిగిన కమ్యూనిస్టు చైనాను నిశితంగా విమర్శించడానికిబదులు, శ్రీ కృష్ణమీనన్‌ను రక్షణమంత్రి పదవినుంచి తొలగించినందుకు, ఆపత్సమయంలో ఆదుకున్న పశ్చిమరాజ్యాలనుంచి ఆయుధ సహాయం పొందుతున్నందుకు నెహ్రూప్రభుత్వాన్ని కమ్యూనిస్టులు విమర్శించడం సాగించారు. ఇదంతా దేశంలో అభివృద్ధి నిరోధక వర్గాలను బలపరచడమేనట! సామ్రాజ్యవాదకూటానికి భారతదేశాన్ని పన్నిహితం చేయడమేనట! ఇదీ భారత కమ్యూనిస్టువర్గాలు చేస్తున్న విమర్శల సారాంశం. పరిగ్గా కమ్యూనిస్టు చైనాకూడా ఇలాంటి విమర్శలనే భారతదేశం మీద కొనసాగిస్తున్నందున, భారత కమ్యూనిస్టులుకూడా పరోక్షంగా ఆ విమర్శలనే పల్లిస్తున్నందున ఈ వర్గాలను ఇంకెంతమాత్రం సహించడానికి వీలులేనిపరిస్థితి ఏర్పడింది. దానికి తగ్గట్టుగానే ప్రభుత్వంకూడా వారిని అరెస్టుచేసి ప్రజాభిప్రాయాన్ని మన్నించింది. దేశద్రోహులకు, పంచమాంగ కళానికి తోటులేకుండా చేసింది.

[illegible] ఒకపార్టీగా చేసిన తీర్మానాలకు, ప్రజలమధ్య జరిపిన కార్యకర్తలుగా కొనసాగించే కార్యక్రమాలకు ఎక్కడా పొంతన వుండదు. ఉదాహరణకు సామ్రాజ్యవాద దేశాల చర్యలను ఖండించడానికి కమ్యూనిస్టులు కొనసాగించే ఊరేగింపులు, ఏర్పాటు చేసే నిరసన ప్రదర్శనలతో పోల్చిచూస్తే, కమ్యూనిస్టు చైనాను ఖండించడానికి వీరు ఏమీచేయలేదనే చెప్పనలసి వుంటుంది. కనీసం పార్టీ జాతీయ కార్యవర్గం చేసిన తీర్మానం ప్రతిని, పార్టీ కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఊరేగింపుగా కమ్యూనిస్టు చైనా ప్రతినిధి కార్యాలయానికి వెళ్ళి ఎందువల్ల అందజేయలేదో ఈ పార్టీ నాయకులు చెప్పగలరా? నిజమైన దేశభక్తులు అయితే వీరు తప్పకుండా, అలవాటు అయిన ఈ పని, చేసి వుండవలసింది. ఇలా చేయకపోగా, దేశరక్షణకు ఏర్పాటు చేస్తున్న సంఘాలలో తమకు ప్రాతినిధ్యమివ్వాలని, ఇవ్వకపోవడం "ప్రమాద"మనీ హెచ్చరికలు చేస్తున్నారు. అంతే కాదు; తెలంగాణాలోని తంబళ్లపల్లి గ్రామంలో రక్షణనిధివసూలుచేసే జాతీయవాదులమీద నీచమైన దాడులు చేశారు; బర్ద్వాన్‌లో ఊరేగింపుమీద రాళ్లురువ్వారు. ఇంతగా విచ్ఛిన్నకరమైన పోకడలు ఈ పార్టీలో కానవచ్చినందునే ప్రభుత్వం తక్షణమే గట్టిచర్య వీరిపై తీసుకున్నది. ఇంకా బయటవున్న కపట దేశభక్తులను కూడా ఒక కంట కనిపెట్టి వుండడం అవసరం. ఎందుచేతనంటే, వీరి చూపు ఇంకా మాస్కోమీద, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంమీద ఆధారపడివుంది, ఇందుకు సంబంధించిన ఆశలు ఏవో [illegible] వుంటాయి. అవ [illegible] కమ్యూనిస్టులమీద నమ్మకం పనాడోపోయింది. ఇక తీరినతర్వాత వీరి ధోరణి ఎలా మారుతుందో చెప్పలేము. కాగా వీరిలో వున్నది మాతృదేశభక్తి కాదు; వీరు "పెకింగ్ భక్తులు"; "మాస్కోభక్తులు." కనుకనే వీరు సమయం వచ్చినప్పుడు దేశద్రోహాన్ని సులభంగా తలపెట్టగలరు. అందువల్లనే వీరిని కూడా ఒకకంట కనిపెట్టివుండడం అవసరం.

భారత్-చైనాల మధ్య శాంతి

సోకర్నో ప్రయత్నం

మనిలా, నవంబరు 21: భారత-చైనా పరిహద్దులో శాంతి ఏర్పడేందుకుగాను తాము చాలా శ్రద్ధగా కృషి చేస్తున్నామని ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో నేడు విలేఖరుల ప్రశ్నలకుసమాధానంగా తెలియజేశారు. ఈ గోష్ఠిలో పాల్గొన్న ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ డయోస్‌దాడో మకాపాగల్ తాము, శ్రీ సుకర్నో, భారత-చైనా సమస్యను చర్చించామన్నారు. మధ్యవర్తిత్వ ప్రసక్తినికూడా శ్రీసోకర్నో లెచ్చారని వెల్లడించారు. వేచి చూడమని సుకర్నో కోరారు గనుక అలా చేయడం భావ్యమనే భావిస్తున్నామన్నారు. శ్రీ సుకర్నో ఇక్కడకొద్దిసేపు ఆగిపిదప తమ "గరుడ"విమానంలో జకార్తా వెళ్లారు.

రసాయనాల ఎగుమతి దారుల సమావేశం

మద్రాసు, నవంబరు 22: రసాయన పదార్థాల వాటికి సంబంధించిన ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి (కలకత్తా) ఆధ్వర్యాన వీటి ఎగుమతిదారుల సమావేశం రేపు ఉదయం 10-15 లకు మైలాపూరు "లజ్" లోని రసాయన హాలులో జరుగుతుంది. పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ప్రారంభం చేస్తారు. శ్రీ ఆర్. చక్రవర్తి అధ్యక్షత వహిస్తారు.

న్యూఢిల్లీ, నవంబరు 22: నూతన రక్షణ మంత్రి శ్రీ యశ్వంతరావు చవన్‌ను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభకు సభ్యులు హర్షధ్వానాలు చేస్తూవుండగా పరిచయం చేశారు.

శ్రీ చవన్ సభాధ్యక్షుని వేదికవద్దకు వచ్చి ఆయనతో కరచాలనం చేశారు.

చైనా కపటోపాయం: కమ్యూనిస్టుల నిజస్వరూపం

పార్లమెంటులో చర్చ విశేషాలు: ప్రభుత్వం అప్రమత్తంగా వుండాలని హెచ్చరికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబరు 22:

'పోరు విరమణ', 'సేనల ఉపసంహరణ' అంటూ ప్రపంచాన్ని మభ్యపరచటానికి చైనాచేసిన 'కొత్త ప్రతిపాదనల'పై నిన్న పార్లమెంటులో జరిగిన సంగ్రహచర్చలో ముఖ్యంగా గమనించవలసిన అంశం వీమిటంటే ఒక్క కమ్యూనిస్టులుతప్ప, కాంగ్రెస్‌సహా సర్వపక్షంవారూ ఐక్యకంఠంగా వాటిని, పూర్తిగా వ్యతిరేకించటం.

చౌ వాసేసలు సెప్టెంబరు 8-కి పూర్వపు స్థానాలకు వాటే సంప్రతింపులకు ఒప్పుకోవటంకూడా మన బలహీనతనే చూపుతుందనీ, కనుక అటుమొన్న రాత్రి ప్రధాన మంత్రి రేడియో ప్రసంగంలో అన్నట్లు చైనావాళ్లు మన సేలమీద దాడుండాబోయేవరకూ సంప్రతింపులు ప్రసక్తి రానివ్వరాదని కొందరు అన్నారు.

'శాంతికి కాదు శరణాగతికే'

రాజ్యసభలో కేటాయింపు బిల్లుపై చర్చసందర్భంలోకూడా కమ్యూనిస్టులు తప్ప తక్కిన అన్ని పక్షాలవారూ చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలను తీవ్రంగా నిరసించారు.

జనసంఘ నాయకుడు ఎ. బి. వాజపేయీ చైనా సూచించిన పథకం శాంతిసాధనకు కాక మన శరణాగతికే ఉద్దేశించినట్టిదని అన్నారు. దీనిని మనం అంగీకరిస్తే చైనా ఆక్రమించుకొన్న మనభూమిని మనం మళ్ళీ వశం చేసుకోవటం పడదన్నారు: సెప్టెంబరు 8. నాటి స్థానాలకు మళ్ళి పోవటంద్వారానే చైనావారు తమ చిత్తశుద్ధిని చాటుకోగలరనికూడా ఆయన అన్నారు:

కాంగ్రెస్ పక్షస్థులలో శ్రీ బి. కె. పి. సిన్హా జె. బి. ఘటర్జీ ఈశాంతి ప్రతిపాదన చైనా ప్రయోగించే అయుధాలలో ఒకటనీ భారత దేశాన్ని మళ్ళీ మోసగించటానికి వేసిన ఎత్తేననీ అన్నారు. పరిస్థితులు మారిపోయాయి. కనుక మన అణుశక్తి విధానాన్ని కూడా మార్చుకొని, అణ్వస్త్రాలను తయారుచేయాలన్నారు.

ఎస్. పి. కె చెందిన శ్రీ చంద్రశేఖర్, దురాక్రమణదారుని తృప్తిపరచటం ద్వారా మనం శాంతిని సాధించరాదన్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ ఎం. రత్నస్వామి ప్రభృతులు కీర్తివును మన సేలనుంచి గెంటివేసేందుకు ఎటువంటి భేరాలకైనా మోసయటానికి దేశం సిద్ధంగా వున్నదన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు భూపేశ్ గుప్త చైనా ప్రతిపాదనల ప్రస్తావనే [illegible] దేశభక్తితో, స్వాతంత్ర్యాల పరిరక్షణకు పాటుపడ వలసిందనీ సమీకరించేందుకు అధికారభాలు పన్నవగైరా చర్యలు తీసుకోవాలని తమ పార్టీ చేసిన సూచనలనే చేశారు.

శ్రీ ఎ. డి. మణి మధ్యనిషేధాన్ని తొలగించాలనీ, మాజీ సంస్థానాధీశ్వరులు దాచుకొన్న బంగారాన్ని స్వాధీనంచేసుకోవాలనీ అన్నారు.

ప్రధానంగా రక్షణ ఖర్చులకుగాను 100 కోట్ల రూపాయల కేటాయింపును కోరే ఈ బిల్లుపై చర్చ ఇంకా పూర్తికాలేదు.

తన్నటలేతాను పోరు విరమించబోతున్నట్లు చైనా చేసిన ప్రకటన, ఆక్షేపకులు తెలంగాణలో ఒకటేనని, గందరగోళం కలిగించి మన జాతీయైక్యతను భగ్నం చేసేందుకే అది ఉద్దేశించబడిందనీ, ప్రధానమంత్రి, ప్రభుత్వయా ఇదివరకే చెప్పి న్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ సమయాన్ని ప్రజలకు వెల్లడిచేయటానికిగాను నగదు బంగారు బంగారు నగల విరాళాలు అందుకోవటానికి అనుమతించబడిన ఏజెన్సీలకు ఈ పంగతి తెలియజేయబడుతున్నది. అవధ్వర్తుల వ్యక్తులకు విరాళాలు సమర్పించటంలో జాగ్రత్త వహించవలసియున్నప్పటికీ ప్రజలు తమకు అంతరంగికంగా తెలిసినవారికి, విశ్వసించగల వారికి, వారు ప్రభుత్వానుమతిని పొందివుండనప్పటికీ, విరాళాలు సమర్పించటంలో ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదు.

ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజల రక్షణ సంఘాన్ని ఏర్పాటు చేసింది. దానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడు, మంత్రులు, ఇతర శ్రీ పురుషులు, ఉన్నతాధికారులతో సహా ఈ సంఘంలో 61 మంది సభ్యులు వున్నారు.

హైదరాబాదు పట్టణానికి, జిల్లాలకు, మునిసిపల్ బాయిలు ఏర్పాటు ఇటువంటిరక్షణ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. వాటికి వరుసగా మేయరు, జిల్లాకలెక్టర్లు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, మునిసిపల్ ఛైర్మన్లు అధ్యక్షులు, బంగారం, బంగారునగల రూపంలో తప్ప మిగతా విరాళాలన్నిటిని స్వీకరించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజా రక్షణ సంఘం కార్యదర్శి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు అధికారమున్నది. ఈ విరాళాలతోపాటు బంగారం, బంగారు నగలను స్వీకరించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజా రక్షణసంఘం సభ్యులు, మేయర్, హైదరాబాదునిటి, కలెక్టర్లకు అధికారమున్నది.

బంగారం, బంగారు నగలతో సహా విరాళాలన్నిటిని స్వీకరించటానికి ఆధికారులు, అధికారులకు అధికారమిచ్చే హక్కు మేయర్, కలెక్టర్లకు వున్నది. నగదు విరాళాలను స్వీకరించటానికి మార్కెటు సంఘాలకు కలెక్టర్లు అధికారమివ్వవచ్చును. ఈ ప్రభుత్వ ప్రతినిధులు స్వీకరించే

చైనాతో చర్చలపై భారత్ విధానంలో మార్పులేదు

యుద్ధవిరమణనుగూర్చి చైనా ఏమిచేస్తుందో చూడాలని విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 21: చైనా భారత రాయబారి కార్యాలయాన ప్రతినిధిద్వారా చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలు భారతప్రజలకు అందినట్లు నేడు ఢిల్లీలో విదేశాంగ ప్రతినిధి ధృవపరిచారు.

పార్లమెంటులో విదేశాంగశాఖ ప్రతిపాదనలలోని కొన్ని విలేఖరులకు నాటి విలేకరుల సమావేశం ఒప్పుకోకపోయినా చైనా తన యీ యుద్ధవిరమణ ప్రతిపాదనలు పరిశీలిస్తుంది" అని ప్రధాన వాక్యాన్ని పేర్కొనారు.

దీని వ్యాఖ్యానంచేస్తూ "మేము దీనిని చేచి చూడవలసి వుంది" అనాయన అన్నారు.

చైనాతో మంతనాల విషయంలో భారతప్రభుత్వం విధానాన్ని స్పష్టం చేస్తూ, ప్రధానమంత్రి నవంబరు 14 న పార్లమెంటులో చైనా ప్రతిపాదనలకుగూర్చి చెప్పిన అంశాన్ని ఉదహరించి "1962 సెప్టెంబరు నాటికి ముందు వున్న పరిస్థితి ఏర్పడితేనే చైనాతో మంతనాలకు భారతదేశం ఒప్పుకుంటుంది"అని విశదంచేశారు.

చైనా ప్రతిపాదనలపై నెహ్రూ చెప్పిన విషయం

నవంబరు 14 న పార్లమెంటులో చైనాచేసిన ప్రతిపాదనల (అక్టోబరు 24న చైనాను ఈ ప్రతిపాదనలు చేసింది) ను గూర్చి ప్రధాని శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారు: "చైనా ప్రభుత్వం ప్రజలను ప్రపంచాన్ని మోసం చెయ్యడానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది. 1959 నవంబరులో తమ స్థావరాలు ఎక్కడ వున్నాయో అక్కడికే తమ సైన్యాలను వెనక్కు లాగుతామని చైనా ఈ ప్రతిపాదనలలో పేర్కొంటున్నది. పరిశీలన వ్యవహారాన్ని గురించిన అసలు అంశాలు ఏమిటో తెలియనివారు, చైనా ఇప్పుడు మూడు సంవత్సరాల క్రిందటి స్థావరాలకు తిరిగి పోతానంటున్నదే అని అద్భుతంపడవచ్చు. అసలు విషయం ఇది. 1959 నవంబరులో చైనా ప్రభుత్వం భారత సరిహద్దులపై తనకు కల కొన్నిటిని ప్రకటించింది. చైనా పటాలప్రకారం ఆ భూమి అంతా తనకు రావలసివుంటుందని శ్రీ చౌ ఎన్ లై అప్పుడు ప్రకటించారు. పూర్వం కూడా ఆ ప్రాంతాలు పటాలలో వున్నాయిగానీ, ఎప్పుడూ అవి తమవి అనలేదు. పైగా ఆ పటాలు చాలాపాతవి, వాటిని పరిదీస్తు తామని కూడా చైనావారు అధికారికంగా మనకు చెబుతూ వచ్చారు. కాని 1959 నవంబరులో, మొట్టమొదటివారి ఆ ప్రాంతాలన్నీ తమవేనన్నకోరికను చైనాప్రభుత్వం ప్రకటించింది. ఆలోపలేడక్ లో కొంత ప్రాంతాన్నిగూడా వారు ఆక్రమించుకున్నారు.

"1959 లో భారతదేశం చైనాపై ప్రతీకారచర్యలు ప్రారంభంచేసింది 1959, 1960, 1961 లలో భారతదేశం సరిహద్దులలో చైనికి కేంద్రాలను నెలకొల్పి, పోలండ్ గాని, మంగోలియాగాని వీటి చైనాకు లేకుండా చేసింది. అక్కడ చైనాతో పెద్ద రోతు యుద్ధానికి తలపడే పనికాకోసం లేదు. ఎంతచేత సంతోషం, చైనా అక్కడనుంచి వీలుగల స్థానాలలో వుంది. ఆ యుద్ధాలను తెచ్చుకోవలసిన అవసరం వుంది. టిబెట్టు చైనాచేతులో వుంది గనుక, ఇది వారికి చేలిక అయిన పని. ఇన్ని కష్టాలువున్నా, భారతసైన్యం అక్కడ స్థావరాలను నెలకొల్పి, వారి ఘాటేని అరికట్టి, కొన్ని చోట్ల వారిని వెనక్కు కూడా నెట్టగలిగింది.

చైనా ప్రతిపాదనలు అంగీకార్యాలు కావు

"కీఫాలో భారతదేశం మెక్మాహాన్ రేఖ దిగువను స్థావరాలు నెలకొల్పుకుంది. భారతదేశం మనుగూగా భారతభూభాగంలో పరిహద్దులకు రెండు మూడు మైళ్లు ఈవలగావుంది. పెకింగ్ ఎంతగానో మెత్తగా కన్పిస్తున్న చైనావారి ఈ ప్రతిపాదనలను మనం అంగీకరించే పక్షంలో, వారు మెక్మాహాన్ రేఖ దాకా వెనక్కు పోతామంటున్నారు. మెక్మాహాన్ రేఖ అంటే చైనావారి భూమేనట. వారు చెప్పే ఆ రేఖ భారతదేశానికి ఇటుగా వుంది. మనం ఇవ్వాళ్ల ఎక్కడివున్నామో అక్కడి నుంచి 20 కిలోమీటర్లు వెనక్కు రావలసివుంది. అంటే, వారి సైన్యం చేతుల్లోను, మనసైన్యం చేతుల్లోను లేని భూభాగం ఈ రెండు సేనలమధ్య దాదాపు 40 కిలోమీటర్ల అంతరంగా ఏర్పడుతుంది. ఆ విధంగా భారతదేశానికి మనుగుకు ఇటువైపున వారు స్థావరం పెట్టుకుంటారు. అక్కడినుంచి వారి ఇష్టంవచ్చినప్పుడు, అడ్డంకులు లేని భూమినుండి ముందుకువచ్చి పడతారు. ఇట్టి ఏర్పాటుకు భారతదేశం ఎన్నడూ అంగీకరించలేదు.

"అటా గే లడక్ లో వారి కోర్కెలను పాటిస్తే, ఇప్పుడు మనం ఉన్న స్థావరాలను వదులుకొని ఇంకా వెనుకకు రావలసివుంటుంది. మనం ఆ పనికి అంగీకరిస్తే, వారు వెంటనే ముందుగా రాకపోవచ్చు; కాని అవకుండాలేదని తెలిగ్గా ముందుకువచ్చే వీలు వారికి లభిస్తుంది.

ఇన్ని కారణాలచేత వారి ప్రతిపాదనలను మనము తిరస్కరిస్తున్నాము.

చైనాచేతుల్లో 13 వేల చ॥ మైళ్ళ భారతభూమి

ఇప్పుడు పరిస్థితులలో, యుద్ధాన్ని ప్రారంభించేక, ఈ నెలలోపలోనే చైనా దాదాపు 13 వేల చదరపుమైళ్ల భూమిని చైనా తిన్నదంకు తెచ్చుకోగలిగింది. నిజంగా ఇంత ప్రాంతాన్ని ఇంకా ఆక్రమించుకోగలదా.

చైనా తప్పిదం

ప్రపంచ కమ్యూనిస్టులను ఒప్పించడానికి డాంగే యత్నం

బొంబాయి, నవంబరు 21: భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. వి. డాంగే సాధ్యమైనంత త్వరలో మాస్కో సందర్శించనున్నారని మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

శ్రీ డాంగే ఇలాంటి పరిణామం ఇకనైనా తప్పుటానికి ఆయన నిరాకరించినప్పటికి జనవరి వచ్చే ఆదివారం నాడు ఆయన ఢిల్లీనుంచి మాస్కోకు బయలుదేరవచ్చునని యిక్కడి భావిస్తున్నారు.

ప్రపంచ కమ్యూనిస్టుకార్మికసంఘాలసమాఖ్య ఉపాధ్యక్షుడుగా శ్రీ డాంగే చైనా భారతి సరిహద్దు పోరాటంలో భారతదేశాన్ని మాటిగా బలపరచవలసినదిగా మాస్కోలో యిప్పుడు సమావేశమవుతున్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘ సభ్యులను కోరుతారని యిక్కడి అనుకుంటున్నారు.

ప్రస్తుత పరిహద్దు వివాదంలో చైనాదు రాక్రమణను ఖండించి, చైనా కమ్యూనిస్టు నాయకుల వైఖరిలో మార్పు కలిగేటట్లు చిత్రీకరిస్తూ కొని రావలసినదిగా కోరుతూ శ్రీ డాంగే, ప్రపంచ కమ్యూనిస్టు నాయకులకు యిదివరకే లేఖలు వ్రాసి ఉన్నారు.

అర్థిక సమన్వయశాఖలో శ్రీ పుల్లారెడ్డికి ఉద్యోగం

న్యూఢిల్లీ, నవంబరు 21: ఇంతవరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ డి. పుల్లారెడ్డికి కేంద్ర ఆర్థిక సమన్వయశాఖలో ఉద్యోగం లభించింది. ఆ శాఖలో ఆయన సలహాదారుడుగా నియమితులైనారు.

ఇప్పటికి 350 మందికిపైగా కమ్యూనిస్టుల అరెస్టు

దేశరక్షణ నిబంధనలక్రింద చర్య: పార్టీ జాతీయమండలి నిరసన

న్యూఢిల్లీ, నవంబరు 21: దేశరక్షణ నిబంధనలక్రింద, నేరనిరోధక చట్టంక్రింద, నేటిరాత్రి 11 గంటలవరకు దేశవ్యాప్తంగా 350 మందికి పైగా భారతకమ్యూనిస్టుపార్టీ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో వివిధరాష్ట్రాలలోని పార్టీ నాయకులు కూడా ఉన్నారు.

అరెస్టు అయినవారిలో ఒక లోక్ సభ సభ్యుడు, 30 మంది శాసనసభలు, శాసనపరిషత్తుల సభ్యులు, కేరళరాష్ట్రం మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వంలో పనిచేసిన విద్యాశాఖ మంత్రులు, డార్జిలింగ్ లో నివసిస్తున్న ఒక నేపాలీ మహిళ కూడా ఉన్నారు.

అన్నిరాష్ట్రాలలోను మద్రాసు రాష్ట్రంలో అరెస్టుచేయబడినవారి సంఖ్య అధికం. ఈ రాష్ట్రంలోనుమాత్రం 100 మంది అరెస్టు అయ్యారు. పశ్చిమ బెంగాల్ లో 47 మందిని, గుజరాత్ లో 25 మంది, పంజాబ్ లో 24 మందిని, ఆంధ్రప్రదేశ్ లో 22 మందిని అరెస్టు చేశారు.

శ్రీ బి. టి. రణదివేతో సహా సుమారు 40 మంది కమ్యూనిస్టులను ఈ 8 వ తేదీన మహారాష్ట్రంలో అరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్ లో నేడు అరెస్టు అయినవారిలో శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, రాజమండ్రి పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్, డి. వెంకటేశ్వరరావు, ఎల్. బాలగంగాధరరావు, ఎన్. రామారావు, కోరట్ల సత్యనారాయణ, మొదలైనవారు ఉన్నారు.

ఆంధ్రలో మరిద్దరి నిర్బంధం

హైదరాబాద్, నవంబరు 22: స్పెషల్ బ్రాంచి పోలీసువారు నిన్న శ్రీ గజ్జల పుల్లారెడ్డి (కడప), శ్రీ పి. నాగేశ్వరరావు (శ్రీకాకుళం గోదావరి) లనుకూడా అరెస్టుచేశారు. ఆంధ్రలో వీరిద్దరితో మొత్తం 24 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారు.

అస్సాములో ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టులను అరెస్టు చేసినట్లు తెలిసింది.

సదాశివన్ అరెస్టు

అనంతపురం, నవంబరు 22. ఆంధ్ర శాసనపరిషత్తు సభ్యుడువి. సదాశివన్ను నేటెవుదయం ఇక్కడ ఆయన ఇంటి వద్ద అరెస్టుచేశారు. ఆంధ్ర కమ్యూనిస్టు ప్రముఖులలో ఈయన ఒకరు.

కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియెట్ విజ్ఞప్తి

దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులను అరెస్టు చేసినందుకు విచారం వెల్లడించనూ భారతకమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియెట్ నేడొక ప్రకటన చేసింది. వారిని విడుదల చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇట్లా అరెస్టు చేయడం "భారతి కమ్యూనిస్టుపార్టీమీద దాడిచెయ్యటమే"నని అరెస్టు చేయబడిన వారిలో పెక్కుమంది దేశరక్షణ కృషికి ప్రజల తోడ్పాటును పరిమితంకావిస్తున్నవారనీ ఈ ప్రకటన తెల్పింది.

రాష్ట్ర ప్రణాళిక: 50 కోట్లు కోత

కేంద్రం ప్రతిపాదన: మంత్రి చెన్నారెడ్డి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, నవంబరు 21: పంచవర్ష ప్రణాళిక అమలుకుగాను చేసిన రాష్ట్రానికి కేటాయించిన మొత్తంలో 450 కోట్లనుండి 400 కోట్లకు తగ్గించుటకు కేంద్రప్రభుత్వము ప్రతిపాదించిందని ప్రణాళికలమంత్రి డా॥ మంత్రి చెన్నారెడ్డి యిక్కడ జరిగిన బహిరంగసభలో చెప్పారు. ఈ కోతఫలితంగా నిర్బంధ ప్రాథమికవిద్య తదితర సంఘసేవా పథకాల అమలు కొంతకాలం వాయిదా పడవచ్చునని కూడా మంత్రి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టుపై త్వరలోనే నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 22: శ్రీశైలం జలవిద్యుత్ పథకాన్ని గూర్చి భారతప్రభుత్వం త్వరలో నిర్ణయించగలదని కేంద్ర ఇరిగేషన్ శాఖ సహాయమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీ ఎన్. రంగాగార్లు వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ అలగేశన్ ఇట్లా చెప్పారు: "ఆ ప్రాజెక్టునుగురించి కేంద్ర జలవిద్యుత్ సంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరివున్న నివేదిక ఆక్టోబరులో అందింది. ఇప్పుడు గోదావరి, కృష్ణా నదులమీద ఇతర ప్రాజెక్టులను గురించి ఆలోచిస్తున్నప్పుడే, ఈ ప్రాజెక్టును గురించి గూడా ఆలోచించి నిర్ణయించడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించుకుంది."

పోచంపాడు ప్రాజెక్టు సంగతి ఏమయ్యింది అని డా॥ కె. ఎల్. రావు ప్రశ్నించారు.

దానిని గూర్చి ఆంధ్రప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నట్లు అలగేశన్ తెలియజేశారు.

జాతీయ రక్షణనిధికి ఇంతవరకు 6 కోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 21: జాతీయ రక్షణనిధికి ఇంతవరకు 6 కోట్ల 7 లక్షల రూపాయలు వసూలులైంది.

శరఖాయ్ కింపెనీలు

అహ్మదాబాద్, నవంబరు 21:— శరఖాయ్ గ్రూపు పరిశ్రమలు రక్షణ నిధికి 19 లక్షల రూపాయలు విరాళం ఇవ్వడానికి నిశ్చయించుకున్నాయి.

చైనా ప్రతిపాదనలు:

మంచి చెడ్డలు భారత దేశమే తెల్సుకోవాలి

సహాయం సాగుతూనే వుంటుందని కామన్సులో మాక్మిలన్ ప్రకటన

లండన్, నవంబరు 21: చైనా కాల్పుల విరమణ ప్రతిపాదన, సంప్రతింపులకు సమ్మతింపదగిన ప్రాతిపదిక ఆధునికాదో తేల్చుకోవలసినది భారత దేశమే నని, భారత కు న్యాయమూ, గౌరవకరమూగా వుంటే పద్ధతిలో శాంతియుతి పరిష్కారం కుదిరితే బ్రిటన్ తప్పక సంతోషిస్తుందనీ ప్రధాన మంత్రి మాక్మిలన్ నేడు కామన్సుసభలో అన్నారు.

పలువురు చేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ ప్రధాని ఇంకా ఇట్లా అన్నారు: ఈ లోగా భారతదేశానికి సహాయం పంపే ఏర్పాట్లలో మార్పు ఏమీ వుండదు. భారత ప్రభుత్వంతో నిరంతర సంబంధం పెట్టుకొనే వున్నాము. వారికేమి అవసరమో తెలుసుకొనేందుకు ఒక సంఘాన్ని కూడా పంపుతున్నాము. కామన్వెల్తు సంబంధాల మంత్రికూడా భారత్, పాకిస్తాన్ వెళ్ళనున్నారు. దురాక్రమణను ఎదుర్కొనేందుకు కామన్వెల్తులో సాటి సభ్యునికి బ్రిటిష్ ప్రభుత్వమూ, ప్రజలూ ఇచ్చిన ముద్దతుకు భారతిప్రజలు ఎంతో సంతోషించారని వారు తెలుసు.

దండయాత్రవల్ల చైనాకుకల్గిన నష్టం

టైమ్సు పత్రిక వ్యాఖ్యానం

లండన్, నవంబరు 22: చైనా తన దండయాత్రవల్ల భారతదేశాన్ని, శ్రీ నెహ్రూను, బ్రిటన్ లో అందులోను ముఖ్యంగా అమెరికాకు సన్నిహితం అయ్యేటట్లు చేసింది; ఇది చైనా యోగక్షేమాలకు గట్టి దెబ్బ. దండయాత్రతో చైనా తన కోరికిన్ తన తలకే నిప్పు ముట్టించుకొన్నట్లయింది. అని లండన్ టైమ్సు "చైనాకు కల్గిన లాభం-నష్టం" అన్న ఒక సంపాదకీయంలో పేర్కొన్నది.

చైనా దండయాత్రవల్ల భారతదేశం అంతా ఆగ్రహోద్రిక్తం అయింది. శ్రీ నెహ్రూ ఇంకా తన తటస్థ విధానాన్ని పట్టుకొని ప్రస్తుతిడామని అనుకోవచ్చు. కాని చైనా ఈ దండయాత్రతో ఆ విధానాన్ని మూలమట్టం కదిపివేసింది. అందువల్ల తిరిగి ఆ విధానము పూర్వస్థితిని పొందడం అన్నది అసాధ్యం" అనికూడా టైమ్సు పత్రిక వ్రాసింది.

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలను గురించి వ్యాఖ్యానిస్తూ భారతదేశం చైనా వాగ్దానాలు, సైన్యం ఉపసంహరణను గురించి, మంతనాలను గురించి ఆఖరికి యుద్ధవిరమణ గురించి ఏమి జరుగుతుందో చూద్దామని కూర్చున్న ఈ సమయంలో చైనా యొక్క ఆపత్కాల ప్రవర్తనం ఒక్క ఆదేశానికేగాక సర్వప్రపంచానికి, అది ఇట్టివని తెలిసిపోయింది అని టైమ్సు వ్రాసింది.

యుద్ధ విరమణను ఒప్పుకోరాదు

శ్రీ నిజలింగప్ప హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, నవంబరు 22: చైనా మోసంచాలాసార్లు ఋజువైందికనుక, చైనా ఏకపక్షంగా చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనను భారతీయులు స్వీకరించరాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు [illegible]

చైనాచేసింది ఒప్పేవని యింకా నిశ్చయిస్తున్న భారత కమ్యూనిస్టుల కార్యకలాపాలను ఒక కంట కనిపెట్టివుండాలని శ్రీ నిజలింగప్ప హెచ్చరించారు.

అపజయాలకు బెదరడం తప్పు

ధైర్యంతో యుద్ధకృషికి తోడ్పడాలి: ప్రజలకు గవర్నర్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 21: గత కొద్దిరోజుల్లో భారతీ యుద్ధరంగంలో [illegible] ప్రజలు తొడ్పడాలి అని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీ విశ్వనాథ సాయంత్రం యిక్కడ చెప్పారు.

భారతి రక్షణనిధికి మిత్ర అధ్యక్షులు జాతీయమండలి [illegible] జరిగిన [illegible] సభలో మాట్లాడుతూ గవర్నర్ ఇంకా ఇలా అన్నారు: "చైనాపై సాగించే యుద్ధము మనలను శీఘ్రగతిని ఆధునిక ప్రపంచంలోకి తోసుకుపోతున్నది. పరిస్థితి వాస్తవాలను తెలిసికొనేట్లు చేస్తున్నది. ఇది దేశానికి పరీక్షాసమయం. ఈ సమయంలో ప్రజలు గట్టి ధైర్యాన్ని, క్రమశిక్షణను చూపాలి. ఆహార పదార్థాలు, అవసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూడవలసి వున్నది.

ఆధునిక యుద్ధాల విజయాలు యుద్ధరంగాలలోనేకాక, ప్రజలు పొలంలో కష్టించి కృషిచేయడంద్వారా యుద్ధరంగంలోని సైనికులకు అవసరమైనవాటిని సప్లయిచేయటం మద్దతు నివ్వాలి. యుద్ధవిజయానికి, దేశంపట్ల భక్తి విశ్వాసాలు చూపాలి.

గవర్నరు తమ రక్షణ నిధికిగాను రు 7740 లు, 8 బంగారు ఉంగరాలు, అర్థతులం తూకంగల బంగారుగొలుసు సమర్పించబడినవి. చిన్నపిల్లలు రు 16 48 న. పైసలు సమర్పించారు. శ్రీమతి ఏలూరుల శ్రీరాములు 144 గ్రాముల బంగారుగాజులు రెండు, శ్రీమతి సోమ జగన్నాథరెడ్డి అర్థతులం బంగారం గవర్నర్‌కు రక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

అంతకుముందు దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి మాట్లాడుతూ, ఈ క్లిష్ట సమయంలో దేశరక్షణకు ప్రతి కుటుంబము దేవాదాయ ధర్మాలకు ఒక యుదకట్టి యివ్వాలని, అనూనుడైన శత్రువు నుండి దేశ గౌరవాన్ని సంరక్షించుకు నేందుకు తమ కుమారులను యుద్ధానికి పంపడంలో ఏతల్లి కూడా వెనుకాడరాదని చెప్పారు.

'మిలాప్' సంపాదకుడు శ్రీ యుక్ వీర్, శ్రీయుతులు పిండా లక్ష్మణ్, సోమణ్ అలీఖాన్, అబూయూసుఫ్ (ఎం. ఎల్. సి.), ఎం. ఎం. హసీమ్ (ఎం. ఎల్. ఎ.), వి. బి. రాజు గార్లు కూడా ఉపన్యసించారు.

గవర్నర్ సతికి విరాళం

హైదరాబాదు, నవంబరు 21: శ్రీమతి పాపిశెట్టి సత్యదేవ్ 21-11-62 నాడు ఆంధ్రప్రదేశ్ గవర్నరు సతి, శ్రీమతి శ్రీనగేశ్‌కు 10 సవరన్ల బంగారాన్ని అందచేశారు. ఈ బంగారాన్ని శ్రీ నగేష్ పతి హైదరాబాదు స్టేట్ బ్యాంకులో జమకట్టారు. ఆ సమయంలో వారు తిరుచేతిమండి ఒక బంగారు గాజునుతీసి దానిని విధికి సమర్పించారు.

కొంచెం తీవ్రఅపజయాన్నైనా కొద్దిగా కల్గింది. అంతిమ్ యుద్ధాలు తప్పకుండా పరిక్షీణిని ధైర్యంగా ఎదుర్కొని, యుద్ధకృషిని మరింత పటిష్టం చేయవలసి వుంది.

పార్లేవారి గ్లూకో బిస్కట్లు

★ రుచిమైనవి, పుష్టికరమైనవి, శక్తిదాయకమైనవి
★ సహజముగా పండిన గోధుమ, శుద్ధ చక్కెర, పోషకమైన పాలనుండి తయారు చేయబడినవి
★ అప్పుడే పొయ్యినుంచి తీసినట్లు కరకరలాడే నిమిత్తం గాలి దొరకకుండా ప్యాక్ చేయబడినవి
★ భారత దేశమందు ఇట్టిరకపు ఒక్క పేగుర్తుగల ఏ బిస్కట్లకంటె అత్యధికంగా అమ్మకమగుచున్నవి

PP. 673 - TEL EVEREST

రాష్ట్రపతి పదవికి ఎన్నిక

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబరు 22: రాష్ట్రపతి పదవికి ఎన్నికకు ఈ నెల 28 వ తేదీన నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక డిసెంబరు 3 వ తేదీన జరుగుతుంది.

స్వతంత్ర పార్టీ కార్యవర్గం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18: చైనా దురాక్రమణ సందర్భంలో నిర్వహించనున్నట్లు నిర్ణయించిన కార్యక్రమాన్ని రూపొందించటానికి నవంబరు 29 వ తేదీన కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయం, విజయవాడలో ఉదయం 10 గంటలకు స్వతంత్రపక్షం కార్యనిర్వాహక సంఘంవారు పార్టీ శాసనసభ్యులు సంయుక్తంగా సమావేశం కానున్నారు.

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, ప్రొ. ఎన్. జి. రంగా ఈ సంయుక్త సమావేశంలో పాల్గొంటారు.

సభ్యులందరూ సమావేశానికి తప్పక హాజరుకావాలని ఉపాధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న కోరారు.

భారత్ ఎలక్ట్రానిక్స్‌లో రాడార్‌ల ఉత్పత్తి

వచ్చే ఏడునుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 22: రక్షణ శాఖ అధీనంలో పనిచేస్తున్న భారత్ ఎలక్ట్రానిక్ కర్మాగారంలో వచ్చే సంవత్సరంనుంచి రాడార్ పరికరాలు ఉత్పత్తి అవుతాయి.

ఈ విషయం నేడు లోక్‌సభలో కాల్డ్ డి చేయబడింది.

చైనాతో తగాదాపై నెహ్రూ ప్రకటన

తొలిసారిగా రష్యన్ పత్రికలలో స్థానం

మాస్కో, నవంబరు 22: సోవియట్ రష్యాలో ముఖ్యమైన వార్తాపత్రికలన్నీ నేడు చైనా ప్రతిపాదనలలో పాటు, వాటిని గురించి శ్రీ నెహ్రూ భారతపార్లమెంటులో చేసిన ప్రకటనను గూడా ప్రకటించాయి.

అటు ఆ ప్రతిపాదనలను, ఇటు ఈ ప్రకటనను పూర్తి పాఠాలుగా ఒక విధంగా ప్రకటించాయి.

పత్రికలలో జరుగుతున్న యుద్ధానిగురించి ఈ పత్రికలలో ఎటువంటి వార్తలు రాని ఇన్నాళ్లు.

ప్రావ్దా, ఇజ్వెస్తియాలు మాత్రం ఇరుపక్షాలను మంతనాలకు దిగవలసిందని విజ్ఞప్తి చేస్తూ సంపాదకీయాలు వ్రాశాయి.

చైనాలో సంఘర్షణ ప్రారంభమైనది మొదలు ఆ సంఘర్షణను గురించి, చైనా ప్రతిపాదనలపైన శ్రీ నెహ్రూ చెప్పిన అంశాలను రష్యా పత్రికలు ప్రకటించడం ఇదే మొదటిసారి.

ఇజ్వెస్తియా 'నిష్పాక్షికత'

మాస్కో, నవంబరు 22: సోవియట్ ప్రభుత్వపత్రిక 'ఇజ్వెస్తియా' చైనా 'పోరువిరమణ' ప్రకటనను, దానిని గురించి నిన్న ప్రధాని నెహ్రూ పార్లమెంటు చేసిన ప్రకటనను వ్యాఖ్యానం ఏమీలేకుండా ప్రకటించింది.

చైనా భారతదేశాల మధ్య పరిహద్దు పోరాటపు వార్తలను రష్యన్ పత్రికలు ఎన్నడూ ప్రచురించలేదు.

స్వతంత్ర పార్టీ కార్యవర్గం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18: చైనా దురాక్రమణ సందర్భంలో నిర్వహించనున్నట్లు నిర్ణయించిన కార్యక్రమాన్ని రూపొందించటానికి నవంబరు 29 వ తేదీన కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయం, విజయవాడలో ఉదయం 10 గంటలకు స్వతంత్రపక్షం కార్యనిర్వాహక సంఘంవారు పార్టీ శాసనసభ్యులు సంయుక్తంగా సమావేశం కానున్నారు.

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, ప్రొ. ఎన్. జి. రంగా ఈ సంయుక్త సమావేశంలో పాల్గొంటారు.

సభ్యులందరూ సమావేశానికి తప్పక హాజరుకావాలని ఉపాధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న కోరారు.

మీ 40 వాట్ల ఫ్లూరెసెంట్ దీపం ఎక్కువ కాంతి నిచ్చేలా చేసుకోండి

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను*

అమర్చి దీపానికి పూర్తి వాట్టేజి అందేలా చేయండి



ఫిలిప్స్ కొనండి— డబ్బు మిగుల్చుకోండి

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు మీ ఫ్లూరెసెంట్ దీపానికి పూర్తి వాట్టేజిని అందజేసి ఎక్కువ కాంతి నిచ్చేలా ప్రత్యేకంగా చేయబడినవి. బాగా పనిచేస్తున్నదీ లేనిదీ లైట్ - మీటరుతో సులభంగా పరీక్ష చేయవచ్చును. ఫిలిప్స్ నాణ్యతకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చును. ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను అనుభవించి డబ్బు మిగుల్చుకోండి.

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు అంతర్జాతీయ పమాణాల ప్రకారం చేయబడినవి. ఐఇసి 82.

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు
* త్వరగా చెడిపోయే ఎక్కువ-ఎండ తరంగి మనగలవు
* స్వల్పకాలంలో దీపం ఎగిరిపోయి నట్టి కాలుక్కుడే ఉన్నుంటుంది.
* పనిచేసేటప్పుడు చప్పుడవదు.
* ఉన్న చోటాను అగ్గిలు తీయబడినవి. చెమ్మ లేమింగ చెక్కు తేదీలవు.
మీ దగ్గర ఫిలిప్స్ దీపం పనిగి ఇంకా పూర్తి పనవాలి తెలుసుకోండి.

మీ ఫ్లూరెసెంట్ ఫిట్టింగులతో

PHILIPS

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను

అమర్చి దీపం బాగా వెలిగేలా చూచుకోండి — ఖర్చు కూడా కలిసి వస్తుంది

*సాధారణంగా 'చోక్' అని అంటూ వుంటారు.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

MANUFACTURERS & SUPPLIERS OF: ELECTRIC & GAS, WELDING ACCESSORIES, WORKERS SAFETY, EQUIPMENTS ETC.
Grams: JOINTWELD Phone: 29170
Ravi INDUSTRIES 642, HAINES ROAD, BOMBAY-11.

టెండరు నోటీసు

కర్నూలు ప్రభుత్వ శిక్షణ కళాశాలకు "ప్రముఖులయొక్క హాస్టల్ భవన నిర్మాణము" నూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., అనంతపూరు వర్కిలు, అనంతపూరు, వారిచేత తమ అనంతపూరు ఆఫీసువద్ద సీలుటెండర్లను 27-12-62 వ తేదీ సా॥ 4 గంటల వరకు అందుకొనబడును.

2. టెండరువివరాలు, నిర్దిష్టప్లానులు ఫారములు, మెడ్యాల్టు వగైరాలు ఖరీదుక్రింద పెట్టు ఒకటికి సెల్సు టాక్సుతో చేరి రు. 10-20 (పది రూపాయలు ఇరవై పయసా పైసలు మాత్రము) పది రూపాయలు ఫారముల ఖరీదుకు ఇరవై పయసా పైసలు సెల్సుటాక్సు క్రింద కలిపి, మేనేజరు, సూపరింటెండింగ్ ఇంజనీరు (పి.డబ్ల్యు.డి.), అనంతపూరు వర్కిల్, అనంతపూరు, వారిఆఫీసునుండి దరఖాస్తుచేసి 17-12-62 తేదీనుండి 26-12-62 వరకు రెండుదినములు లుచేరి, అన్ని పనిచేయు దినములలోను పొందవచ్చును. డాక్యుమెంట్ల ఖరీదు క్రింద ఒక దఫా వెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

3. టెండరుతో పాటు వెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము రు. 12,500/- (పన్నెండు వేల అయిదువందల రూపాయలు) మాత్రమే. పీటిని టెండరు దాఖలుమొట్టకు జతపరిచిన పూర్తి టెండరు నోటీసులో తెలిపిన రీతిగ ప్రభుత్వ ట్రెజరీలో రొఖంగామాత్రమే చెల్లింపవలెను. కాల డిపాజిట్ రసీదులు, నిబంధనులైన సేవింగ్స్ సర్టిఫికేట్లు లేక సెక్యూరిటీలను ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్లు క్రింద అంగీకరించబడవు.

4. ప్రతి టెండరుతో పాటు ఇన్కంటాక్సు సర్టిఫికేషన్ సర్టిఫికేటు జతపర్చవలెను. ఈ సర్టిఫికేటు తగినటువంటి ఆదాయపుటాక్సు అథారిటీవారిచేత రేదీ 28-12-61 కి తర్వాత జారీచేయబడినదిగా ఉండవలెను. అట్లు కానిచో టెండర్లు నిరాకరించబడును.

5. టెండరు మరియు కాంట్రాక్టు ఫారము ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖవారి స్టాండర్డు ఫీస్ వర్కు లేక వెల్ ఫారం రీతిగ ఉండవలెను.

(సం) పి. రామకృష్ణయ్య,
సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి,
అనంతపూరు సర్కిల్, అనంతపూరు.

నేటి వార్తలు

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, నవంబరు 24

హైదరాబాద్ (ఎ)
(40.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 బృంద గానం 7-45 గీత కావ్యమంజరి (విజయవాడనుండి రిలే) 8.15 హిం. వా. 8.30 విజయవాడ వార్తలు 8-40 ఉర్దూ వార్తలు 9-00 సంగీత కార్యక్రమం 11-40 ఉర్దూ వార్తలు మధ్యాహ్న 12-30 కార్మికులకోసం కార్యక్రమం 1-20 వార్తలు (విజయవాడనుండి రిలే) 1.30 కడియాల కళాశాల (విజయవాడనుండి రిలే) 2.0 కవిత 2.10 ఉ. వా. 2-20 కథ 2-30 ప్రసార సమాప్తి. 6.30 పూలాపంపి పిల్లల కార్యక్రమము 4 ప్రసార సమాప్తి.

సా॥ 6 సాయంత్ర ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 మాంజెస్ కార్యక్రమము 7-15 ఆంధ్ర ప్రదేశ్ వెలుగు ఉద్యోగ హిందీ ప్రసంగం 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7.40 వికాస తరంగిణి: ప్రజాళి కొపరి దయయు 8.0 కవితాంతరము: మహాకవి వేదవ్యాస హిందీ ప్రసంగం 8.30 ఆంగ్ల పద్య 8-40 విరామసంగీతము 8-45 తెప్పలో తెలుగు వార్తలు 9-15 ఉర్దూ వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-0 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎనలె 7.45 ప్రసార సమాప్తి. 8-0 ఎనలె 9-0 ప్రసార సమాప్తి.

మ॥ 1-10 ఎనలె 12.10 పి. కప్పు స్వామి: వయోలిన్ 12.30 ఎనలె 2-0 వాతావరణ సూచన 2.30 ప్రసార సమాప్తి. 8.30 ఎనలె 4-0 ప్రసార సమాప్తి.

సా॥ 6-0 ఎనలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎనలె 8-0 తెలి వాద్యకచ్చేరీ 8-15 ఎనలె 9-15 భయస్థుడు వాటిక 9-30 ఎనలె 11-0 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాదునుండి రిలే) 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 డి.పద్మపతి 8-15 హిం. వా. 8-30 కిణి, వయోలిన్: ఆర్. కృష్ణమూర్తి, ఆర్. రామనాథన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11.40 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12.10 గీతిమంజరి 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1.00 వనితావాణి: స్త్రీల కార్యక్రమం 1-30 విశ్వవిద్యాలయాలకు 2-00 బొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమం 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-0 సాయంత్ర ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6.15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 [illegible] 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 [illegible]: వాద్య కృతులు 8-15 ఆంగ్లంలో వార్త 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 లలిత సంగీతం 8-5 హైదరాబాదు వలె 8-55 నేటి కార్యక్రమం 9-15 వాటిక: హైదరాబాదునుండి రిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం, 6.50 తుది ప్పాడిల్ గళ, 7.00 వాద్య గోష్ఠి, 7.10 నేటి కార్యక్రమ వివరణ, 7.15 తి. వా. 7-30 వి. శాంతి, 8.00 మధుర గీతం, 8.15 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 కదంబం, 1-30 గానమంజరి, 1.40 హిం. వా. 1-50 వాతావరణ సూచన, 2-00 తి. వా. 2-10 వయోలిన్ యుగళం: నిలయ విద్వాంసులు, 2-30 తిరువాడి ఎస్. కృష్ణమూర్తి, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 జి. వి. పట్టమ్మాల్, 6-05 ప్రాంతీయ వెయిదిగల్, 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే), 7-15 తి. వా. 7-30 విమలా కృష్ణమూర్తి, 8-00 కాపల్య రామకృష్ణ రెడ్డి: వీణ, 8-30 ఢిల్లీనుండి రిలే), 8-45 వాద్య సంగీతం, 8.45 వాద్య గోష్ఠి, 9-00 ఎమ్. వి. మాలతి, 9-15 మధురగీతం, 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.8 60.98 మీటర్లు)

ఉ॥ 6.45 మద్రాసు ఎ వలె 7-15 సుప్రభాతం సంస్కృతి కార్యక్రమం 7.30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.8, 49.80 మీటర్లు)

మ॥ 1-00 ఎ వలె 1-40 గీతిమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి 3-00 పిల్లల కార్యక్రమము 3-40 ముత్తుకువియల్ పిల్లల కార్యక్రమము 4-30 ప్రసార సమాప్తి.

(211.8 మీ 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-15 వాతావరణ సూచన 6.25 కార్యక్రమ విస్తరణ 6.30 పి. ఆర్. రంగనాథన్ వేణువు 7-15 సంగీత మాల 7-30 కొంచికలంబకమ్ తమిళ వాటిక 8-30 తాళిక్కుడి ఎస్. అయ్యాస్వామి 9-15 అంగ్ల నాటకం 9-25 వాద్య సంగీతము 9-30 పాశ్చాత్య సంగీతం 11-00 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

బంగారు మార్కెట్

హైదరాబాదు, నవంబరు 22: ముత్యాల రామచంద్రరావు వర్తకమున వెండి బంగారు. వర్తకులు, పిరి యాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4690.

1. బంగారం	96.00
2. అశోక మీటు	96.25
3. వజరము	78.00
4. వెండి 100 తులాలు	200.00
5. వెండి చిల్లర తులం	2.05

మద్రాసు

మద్రాసు, నవంబర్ 22

వజరము 8 (గ్రాములు)	రు. 84.00
వెనూరు బంగారం 10 (గ్రాములు)	రు. 100.50
మూసా బంగారం 10 (గ్రాములు	రు. 98.00
వెండి దిమ్మలు రెడి 1 కిలో (గ్రాం)	రు. 202.00
వెండి చిల్లర ధర 10 (గ్రాములు	రు. 2.10

చక్కెర

పారి 100 కి. గ్రాములు బస్తా రు. 111-00 టు 111-25

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ మిల్లర్ 3 యు.ఎస్. యం. ఎ.

రెడి 326.80 కిలోగ్రామ్:	రు. 168.00
తిరువత్తూరు (80 కిలోగ్రామ్:	రు. 157.00
వేరుశెనగకాయలు మేలురకంవంట వేనవంట 16.5 కిలోగ్రామ్:	68.00
క్వీన్ యం. యన్.	రు. 54—25
జరోప్	రు. 53—25
రజా	రు. 53—25

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబర్ 21: మార్చి వాయిదాధరలు ఈవెలె ఇలా వున్నవి:

ప్రారంభం ధర	34.06
ముగింపు ధర	34.10

ప్రథమచికిత్సా కేంద్రం
మేయర్ కుముదినీదేవిచే ప్రారంభం

హైదరాబాదు, నవంబరు 20:— హైదరాబాదు పౌర రక్షణ సంఘం ప్రథమచికిత్సా, హోంనర్సింగ్‌లో శిక్షణ తీసుకొనుటకు ప్రారంభించారు. శ్రీమతి హాక్సర్ వివాహము లో మొదటిజట్టు శిక్షణకు మేయర్ రాణీ కుముదినీదేవి ప్రారంభోత్సవము చేశారు. రెండవ జట్టు శిక్షణ నవంబరు 22 నుంచి ప్రారంభమవుతుంది. శిక్షణ తీసుకొనులు ఇంగ్లీషులో జరుగుతుంది.

క్రీడారంగం:

రోవర్స్ క్లబ్ ఫైనల్సులో ఆంధ్ర పోలీసు జట్టు

బొంబాయి, నవంబరు 21: ఆంధ్రపోలీసు జట్టు ఇరాని ట్రోఫీ కబ్బు జట్టు మధ్య జరిగిన రోవర్స్ కబ్బు ఫైనల్ టూర్నామెంటు ఫైనల్సులో ప్రవేశించింది.

1950-57 ల మధ్యకాలంలో అద్భుతాలు సృష్టించి ఈటలో చాంపియనుపిమ్మట కోల్పోయింది.

ఫైనల్సు ఆట శనివారంనాడు జరుగుతుంది. టూర్నామెంటు బెంగాల్ జట్టుపై ఆంధ్రపోలీసు జట్టులో ఇందులో పరుగొక్కటవలసి వస్తుంది:

డేవిస్‌కప్పు ఇంటర్ జోనల్ ఫైనల్సు

మద్రాసు, నవంబరు 21: మద్రాసులో శనివారంనాడు జరుగనున్న డేవిస్ కప్ ఇంటర్ జోన్ ఫైనల్సులో అమెరికాకు వెళ్లిన జట్టు (కిపి. కొంత్రిరాస్ వారు కత్తానవ ఇక్కడికి వస్తున్నది. వారు ఇప్పుడు ఢిల్లీలోవున్నారు.

రంజీ ట్రాఫీలో మైసూరు,-ఆంధ్ర

బెంగుళూరు, నవంబరు 21: నవంబరు 24 నుంచి 26 దాకా ఇక్కడి పరగనున్న రంజీట్రాఫీ క్రికెట్‌లో ఆంధ్రపై మైసూరు ఆడుతుంది. ఆంధ్ర జట్టులో ఎన్. ఎం. హుస్సేన్ కెప్టెన్.

వినియోగధరలు
హైదరాబాద్, వరంగల్లులో పెరుగుదల

హైదరాబాద్, నవంబరు 16:— పాటకతెరగతులకు వర్తించే వినియోగదార్ల ధరల సూచిద్వారా హైదరాబాద్, వరంగల్లులో రెండు పాయింట్లు పెరిగినట్లు కనిపిస్తోంది. నిజామాబాద్‌లో సూచి స్థిరమవుతుంది.

హైదరాబాద్ నగరములో ధరల సూచి ఆగస్టునుండి సెప్టెంబరుకు రెండు పాయింట్లు పెరిగి 222 పాయింట్లు 224 అయింది. ఆ క్రితము సంవత్సరముతో పోలిస్తే 11 పాయింట్లు పెరిగింది.

జొన్నలు, ఉల్లిపాయలు, కెల్లం, చింతపండు, పసుపు, అలంధరలు పెరిగినందున ఆహారధర్మము సూచి 4 పాయింట్లు పెరిగి 250 అయింది. అయితే గోధుమలు, పప్పులు, కూరలు, కొబ్బరి, నెయ్యి, పాలు, పెరుగు, చేపలు, మాంసముధరలు పడిపోయినందున సూచి పెరుగుదల కొంతవరకు ఆరికట్టబడింది.

బంటచెరుకు, దీపాలధర్మము సూచి 3 నుంచి 223 కు పెరిగింది. కిరోసిన్ పేడకలధర పెరగడము ఇందుకు కారణము.

5 వ వారం సెలెక్ట్ ... (మద్రాసు)లో
గీతాంజలి పిక్చర్స్ వారి
"బిస్ సాల్ బాద్"
దర్శకత్వం: కిశోర్ సాహు
సంగీతము & నిర్మాణము: హేమంత్ కుమార్
రోజూ 3 ఆటలు
అంబికా చిత్ర ప్రైవేట్ లిమిటెడ్, చెన్నపట్టణం వారి కిరిజ

నేడే చూడండి! (పసందంగా చూడదగిన రంగుల చిత్రం
నెల్లూరు .... రంగమహల్‌లో
From METRO-GOLDWYN-MAYER
WILLIAM WYLER'S PRESENTATION OF
M. G. M. వారి
"బెన్‌హూర్"
(ఇంగ్లీషులో)
రోజూ రెండాటలు.
సా॥ 5-30; రాత్రి 9.45 గం॥
ఆదివారములు ఉదయం 9-00 గం॥లకు ఆటలు కలవు.
హెచ్చింపబడిన రేట్లు: రు॥ 2-25; 1-56; 1-25; 0-81; 0-50
అన్నిరకముల ఫ్రీ పాసులు చెల్లనేరవు.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు
హేమో-ట్రాక్టో మాల్ట్
హేమో-ట్రాక్టో మాల్ట్ జీర్ణశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శరీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును.
హేమో-ట్రాక్టో మాల్ట్‌లో శక్తినిచ్చే అనేక లవణములు కలవు. అవి రక్త వర్ధకమైనవి కనుక పరమాణు పటుత్వమును యిస్తాయి. దాని కాలయోగ వాడబడుతున్న హేమో-ట్రాక్టో మాల్ట్ మిమ్మల్ని శక్తివంతులుగా ఉండేలా ఉంచుటలో సహకరిస్తుంది.
అలెంబిక్ ఔషధి
A 62-472. TEL.



మీ బట్టలను ఉతికి కాస్త
టినోపాల్
ఉపయోగించి వాటిని నిజంగా తెల్లగా చేసుకోండి
ఉత్పత్తిదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ వడి వారి, బరోడా
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965, బొంబాయి-1
TEL SISTA'S-SG-178



ప్రతి చిటుక ఆహ్లాదకరమైనదే!
శాస్త్రీయముగా కల్తీలేని సరకులతో తయారగును.
శ్రీ అంబాళ్
ఆఫీసర్స్ ముక్కుపొడి
తయారు చేయువారు:
శ్రీ అంబాళ్ & కంపెనీ,
పి. బి. నెం. 3. మద్రాసు-1.

లిప్టన్
LAOJEE
లావోజీ టీ
కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి



మద్రాసు ప్రభుత్వమునకు 1963-1964 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామగ్రియు, కాటింగ్ సామగ్రియు సప్లయి చేయుటకు

టెండరు నోటీసు

1963—1964 సంవత్సరమునకు మద్రాసు గవర్నమెంటుకు అవసరమైన యీ క్రింద వివరించిన స్టేషనరీ సామగ్రియు, మరియు కాటింగ్ సామగ్రియు సప్లయి చేయుటకు, సీలువేసిన కవర్లలో ఒక్కొక్క గ్రూపునకు వేరువేరుగా టెండర్లు పంపగోరడమైనది. టెండర్లు, కంట్రోలరీ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మింట్ బిల్డింగ్స్, మద్రాసు-1, వారిచే ఆఫీసులో, ఆయా తేదీలలో సా॥ 5 గంటలవరకు అంగుకొనబడును.

గ్రూప్	సామగ్రి వివరము	టెండర్లు అంగుకొన ఆఖరు తేది
"ఎ"	డ్రాయింగ్ సామగ్రి	4 జనవరి 63 సా॥ 5 గం॥ వరకు
"బి"	డుప్లికేటర్లకు, కెమెరాలకు ఉపకరణములు	
"సి"	కత్తి సామగ్రి (కత్తెర్లు, పంచ్‌లు, పిన్నులు మ॥)	
"డి"	వ్రాత సామగ్రి	5 జనవరి 63 సా॥ 5 గం॥ వరకు
"ఇ"	చిల్లర సామగ్రి	
"ఎఫ్"	సిరాలు	
"జి"	కాటింగ్ సామగ్రి	

ఇతర వివరములు, కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, ఫస్ట్ లైన్ రోడ్, మద్రాసు-1 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్, మద్రాసు-1.
సి. డి. జాన రామన్, ఐ. ఎ. ఎస్. (Retd.)



Printed and Published for Nageswara Rao Estates (Pr vate) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703